# వివరాల పట్టిక

- సంపాదకీయం
- సంక్షేమ ట్రస్టు సమాచారం
- బాధితుల స్థితిగతులపై అధ్యయనం....
- గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పై చర్చ
- క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ప్రాంతాల వివరాలు
- దాతల జాబితా
- విరాళల సేకరణ

ప్రియమైన పాఠకులకు,

గత ఫిబ్రవరి 10వ తేదీన గ్రీన్ పార్క్ హోటల్లో చారిటబుల్ ట్రస్టు వార్షిక ఉపకార వేతనాల ప్రధానోత్సవం జరిగింది. ఇది విద్య ధాతృత్వాలకు సంబంధించిన అంశం. ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడం ద్వారా అండగా నిలవడం "సంక్షేమ చారిటబుల్ ట్రస్టు" ఆశయాల్లో ఒకటి. ఈ ప్రతిపాదకపైనే ఉపకార వేతనాలకు లబ్దిదారుల ఎంపిక ఉంటుంది.

మన సంస్థ ద్వారా ఉపకార వేతనం అందుకుంటోన్న విద్యార్థి ఓసారి ఇలా ప్రశ్నించాడు. తనతోపాటు అదే కళాశాలలో చదువుతున్న చాలా మంది విద్యార్థులు ఉపకారవేతనం కోసం దరఖాస్తు చేసినా, కరీంనగర్ క్యాన్సర్ అస్పత్రి ప్రాంగణంలో నిర్వహించిన ఇంటర్వ్యూలో మాత్రం ఎంపిక కాలేదని చెప్పాడు. వాళ్లను ఎందుకు ఎంపిక చేయలేదో తెలుసుకోవాలనుకుంటున్నట్లు చెప్పాడు. నిజానికి ఈ ప్రశ్నకు ముందస్తు అవగాహన లేకుండా సమాధానం చెప్పడం కష్టం. మన ద్వారా ఉపకార వేతనం పొందాలనుకునే అభ్యర్థి దరఖాస్తుతోపాటు ఉపకార వేతనాన్ని ఎందుకు పొందాలనుకుంటున్నాడో తెలిపే అభ్యర్థనను కూడా సునిశితంగా పరిశీలిస్తాం. అదే సమయంలో అర్హత పరీక్షల్లో అతను సాధించిన మార్కులు, ప్రతిభను కూడా గణనలోకి తీసుకుంటాం. ఈ వివరాల ఆధారంగా అతను ఉపకార వేతనం పొందడానికి అర్హుడో కాదో ప్రాథమికంగా నిర్ణయిస్తాం. ప్రాథమిక దశను అధిగమించిన అభ్యర్థులకు వారి తల్లిదండ్రుల్ని కూడా పిలవడం ద్వారా వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల్ని అంచనా వేయడానికి వీలవుతుంది. తద్వారా అసలైన అర్హులకు ఉపకారం అందుతుంది. ఈ ప్రక్రియలో ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతుడైన విద్యార్థికి లబ్ధిచేకూర్చడమే మా అసలు లక్ష్యం. ఈ దశలో కూడా విద్యార్థి దరఖాస్తును తిరస్కరించడానికి అవకాశాలున్నాయి. ఎంపిక ప్రక్రియలో ఈ దశను కూడా అధిగమించిన విద్యార్థికి వారి కోర్సు వ్యవధిలో నిర్ణీత మొత్తాన్ని ఉపకార వేతనంగా అందిస్తాం. మెడికల్ కోర్సులకైతే కోర్సు వ్యవధిలో గరిష్టంగా రూ.70 నుండి 80 వేలు, ఇంజనీరింగ్ కోర్సులకు రూ 50 నుండి 60 వేలు, ఇతర కోర్సులకు రూ 40 వేలను ఉపకారం అందిస్తాం. ఇప్పటి వరకు ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా సాగుతోంది.

**హారీతా రావు**
సంపాదకురాలు.

# సంక్షేమ ట్రస్టు సమాచారం

ఇప్పటి వరకు 395 మంది విద్యార్థులకు మన సంస్థ ద్వారా ఉపకార వేతనాలు అందాయి. ఇందుకోసం ఇప్పటి వరకు రూ **2,39,47,500** ఖర్చు చేశాం. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ **44,30,000** ఉపకాకార వేతనాల కోసం ఖర్చు పెట్టాం. ఇది దాలకు ప్రత్యేకించి మన చైర్మన్ గారికి ఎంతో సంతోషాన్నిచ్చింది. దీనికి కారణం మనం ఇతరుల కలలను సాకారం చేయగలుగుతున్నాం. వారికి సాయపడటం ద్వారా ప్రతి ఒక్కరు తమ లక్ష్యాలను చేరుకుని తమ కలలను నెరవేర్చుకోడానికి స్వతంత్రులుగా జీవితాన్ని గడపడానికి అండం నిలుస్తున్నాం. ఈ సందర్భంగా ప్రాచీన చైనా సామెతను జ్ఞప్తికి వస్తోంది. ఆకలితో ఉన్న వాడికి ఇవ్వడం ద్వారా ఒక రోజు కడుపు నింపచ్చేమోకాని అదే వ్యక్తికి చేపలు పట్టడం నేర్పిస్తే జీవితాంతం పోషించిన వారిమవుతామన్నది అక్షర సత్యం.




సంక్షేమ ట్రస్టు ద్వారా ఉపకార వేతనం అందస్తోన్న కపిల్ ఇంజనీర్స్ మేనేజింగ్ శ్రీ జితేందర్ రావు




ఉపకార వేతనం అందుకుంటోన్న విద్యార్థిని



సంక్షేమ ఉపకార వేతనాల ప్రధానోత్సవానికి హాజరైన విద్యార్థులు, సంస్థ ఉద్యోగులు



**సుశృత క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బాధితుల స్థితిగతులపై అధ్యయనం....**

***దిగువ పేర్కొన్న వివరాలు సుశృత క్యాన్సర్ ఆస్పత్రిలో వైద్య సేవలందిస్తోన్న డాక్టర్ హేమంత్ డాక్టర్ పి.రాజారావు లు రాసిన పరిశోధనా పత్రం నుంచి సంగ్రహించినవి. పూర్తి వ్యాసం*** www.biomedscidirect.com ***నుంచి పొందవచ్చు.***

బ్రెస్ట్ క్యాన్సర్ తర్వాత స్త్రీలు సర్వైకల్ క్యాన్సర్ ముప్పునే ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌గా పిలిచే ఈ వ్యాధి బాధితుల్లో 80 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే ఉన్నారు. ఈ అధ్యయనం ద్వారా సర్వైకల్ క్యాన్సర్ బాధితుల స్థితిగతులు, నేపథ్యాలు, వారి సామాజిక పరిస్థితుల్ని అవగతం చేసుకోవచ్చు. ఈ వైద్య అధ్యయనం కోసం దిగువ పేర్కొన్న అంశాలను పరిగణలోకి తీసుకున్నాము.

| | |
|---|---|
| వయస్సు | భౌగోళిక ప్రాంతం |
| వృత్తి | మతం |
| వైవాహికస్థితి | వైద్య సదుపాయాలు |
| విద్యార్హతలు | వ్యాధి తీవ్రత |

2007 నవంబర్ నుంచి 2012 ఏప్రిల్ మధ్య కాలంలో సుశృత క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందిన 15–65 సంవత్సరాల మధ్య ఉన్న 650 మంది వ్యాధి బాధితుల సమాచారాన్ని అధ్యయనానికి నమూనాగా సేకరించారు. అన్ని గణాంకాలు నిర్దిష్ట ప్రశ్నావళి ద్వారా వ్యాధి పీడితుల ద్వారా సేకరించినవి. నిర్దిష్ట సమాచార లక్ష్యంగా వ్యాధి – బాధితుల నుంచి ఈ వివరాలను సేకరించాము.

## శాస్త్రీయమైన ఈ అధ్యయనం ద్వారా దిగువ ఫలితాలు

- వ్యాధి బాధితుల్లో ఎక్కువ మంది 65 ఏళ్ల పైబడిన వారున్నారు. ఆ తర్వాత 45 – 54 ఏళ్ల మధ్య వయసు వారున్నారు. మొత్తం నమూనాలో 14.6 శాతం 25 – 35 మధ్య వయసు వారున్నారు.
- వ్యాధి బాధితుల్లో ఎక్కువ భాగం అసంఘటిత రంగాల కార్మికులున్నారు. ఆ తర్వాత గృహిణులు, వ్యవసాయ కూలీలు ఉన్నారు. ఇక సంఘటిత రంగాల ఉన్న వారితోపాటు వృత్తి నిపుణుల్లో వ్యాధి తీవ్రత తక్కువగా ఉంది.
- వ్యాధి బాధితుల్లో 91.2 శాతం వివాహితులున్నారు. 7.3 శాతం మంది వితంతువులున్నారు. 1.5 శాతం అవివాహితులున్నారు.
- సర్వైకల్ క్యాన్సర్ బాధితుల్లో 57 శాతం మంది హిందువులు, 16 శాతం మంది ముస్లింలు, 15.3 శాతం మంది క్రైస్తవులు ఉన్నారు. ఇక ముస్లింలలో సర్వైకల్ క్యాన్సర్ తక్కువగా ఉండటానికి వారి మతాచారాలు కారణమై ఉండొచ్చు. లైంగిక చర్యల ద్వారా సంక్రమించే వైరస్‌లను వ్యాప్తి చెందకుండా నిరోధించడంలో పురుషుల సున్తీ ఆచారం దోహదపడుతుండొచ్చు.
- ఇక సామాజిక, ఆర్థిక పరిస్థితులను పరిశీలిస్తే 62 శాతం వ్యాధి బాధితులు అల్పదాయ వర్గాల వారే ఉంటున్నారు. మధ్య తరగతి కుటుంబాల్లో ఈ వ్యాధి 23.4 శాతం ఉంటే ఉన్నతాదాయ వర్గాల్లో 14.6 శాతం మంది వ్యాధి పీడితులున్నారు.
- సర్వైకల్ క్యాన్సర్ బాధితుల్లో ఎక్కువమంది నిరక్షరాస్యులు. 80.3 శాతం మంది నిరక్షరాస్యులుంటే 19.7 శాతం మంది అక్షరాస్యులున్నారు.
- వ్యాధి బారిన పడినవారిలో 38.7 శాతం మందికి కీమోథేరపీ, రెడియో థెరపీ చికిత్సలు అవసరమయ్యాయి. 8.7 శాతం మంది రోగులకి శస్త్రచికిత్సలు అవసరమయ్యాయి.
- 16.2 శాతం సర్వైకల్ క్యాన్సర్ బాదితుల్లో చివరి దశలో వ్యాధిని గుర్తించారు. ఫలితంగా వారికి భాదనుంచి ఉపశమనం కలిగించె చికిత్సకె పరిమితం కావల్సి వచ్చింది. 40.1 శాతం మంది లో ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించారు.

## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌పై చర్చ

వ్యాధి చికిత్స కోసం అస్పత్రికి వచ్చిన వారిలో అత్యధిక శాతం మందిలో క్యాన్సర్ వ్యాధి లక్షణాలు స్పష్టంగా కనిపించాయి. వ్యాధి పీడితుల వయసు, లైంగిక నేపథ్యాల ఆధారంగా క్యాన్సర్ బారినపడే అవకాశాలు రెట్టింపయ్యాయి. దిగువ శ్రేణి సామాజిక, ఆర్థిక నేపథ్యం ఉన్న వారిలో వ్యాధి లక్షణాలు ఎక్కువగా కనిపించాయి.

దీనికి చిన్న వయసులోనే పెళ్లి జరగడం, ఎక్కువ మంది పిల్లలకు జన్మనివ్వడం, జననావయాల శుభ్రత పాటించకపోవడం వంటి కారాణాలున్నాయి.

నిజానికి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించవచ్చు. ప్రతి మహిల ఏటా పాప్‌స్మియర్ పరీక్షను జరిపించుకోవడం ద్వారా వ్యాధిని ముందే గుర్తించవచ్చు. తద్వారా క్యాన్సర్ కారక మరణాలను ముందే తగ్గించవచ్చు. ఈ వ్యాధి వ్యాప్తి చెందడానికి ప్రధాన కారణం వైద్య పరీక్షలపై ప్రజల్లో కావాల్సినంత అవగాహన లేకపోవడం ప్రధాన లోపంగా మారింది. దీనికి తోడు కుటుంబ, సామాజిక పరిస్థితులు, వైద్య పరీక్షలపై నెలకొన్న అపోహలు వ్యాధి వ్యాప్తి చెందడానికి కారణమవుతున్నాయి.

సర్వైకల్ క్యాన్సర్‌ను నిరోధించవచ్చు. మనుషుల ద్వారా సంక్రమించే వైరస్‌ల ద్వారా వృద్ధి చెందే వ్యాధి నిర్ధారణ పరీక్షలను పేద ప్రజలకు ప్రభుత్వమే ఉచితంగా నిర్వహించాలి. లైంగిక విజ్ఞానం సురక్షిత శృంగారానికి కండోమ్ వినియోగం వంటి అంశాలు గర్భాశయ క్యాన్సర్ వ్యాప్తి చెందకుండా నిరోధించడంలో దోహదపడతాయి.

ఇక చిన్న వయసులో పెళ్లిళ్లతో కలిగే అనర్ధాలను ప్రజలకు వివరించాలి. ఇందుకోసం ప్రభుత్వ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలి. పదేపదే గర్భం దాల్చడం, అనారోగ్యకరమైన వాతావరణంలో జీవించడం క్యాన్సర్‌తో పాటు ఇతర వ్యాధులకు ఎలా దారి తీస్తుందో ప్రజలకు సమర్ధవంతంగా వివరించాలి.

**ఇప్పటి వరకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన ప్రాంతాలు.**

| క.సం. | తేది. | ఊరు | పు. | స్త్రీ. | మొ. |
|---|---|---|---|---|---|
| 1 | 15-02-2012 | తొర్రూర్ | 9 | 21 | 30 |
| 2 | 27-12-2012 | కాటారం | 32 | 98 | 130 |
| 3 | 28-12-2012 | ఆర్మూర్ | 9 | 14 | 23 |
| 4 | 11-1-2013 | హుస్నాబాద్ | 9 | 4 | 13 |
| 5 | 24-1-2013 | కోనరావుపేట్ | 35 | 90 | 125 |
| 6 | 30-1-2013 | దూలికట్ట | 35 | 70 | 105 |
| 7 | 16-2-2013 | ముస్తాబాద | 25 | 46 | 71 |

**తొర్రూర్ మరియు ఆర్మూర్ క్యాంప్‌లను నిర్వహించిన దాతలకు మా కృతజ్ఞతలు.**

**తొర్రూర్**

1) ఎల్.ఎన్. విశ్వేశ్వర్ రావు (ప్రెసిడెంట్)
2) ఎల్.ఎన్. పి. రఘు నారాయణ (సెక్రెటరి)
3) ఎల్.ఎన్. గవర్నర్ డా॥ కె. రాజేందర్ రెడ్డి, (క్యాంప్ చేర్మేన్)

**ఆర్మూర్**

1) డా॥ అశోక్ (ఐ.ఎమ్.ఏ. ప్రెసిడెంట్)
2) డా॥ కరుణ (ఐ.ఎమ్.ఏ. సెక్రెటరి)
3) ఎల్.ఎన్. రాజన్న (ఎల్.ఎన్. ప్రెసిడెంట్)



తొర్రూరులో నిర్వహించిన క్యాన్సర్ నిర్ధారణ శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న డా॥ హేమంత్ కుమార్




ఈ మహా యజ్ఞానికి సహకరిస్తున్న దాతలందరికి ధన్యవాదాలు

**అన్నదానానికి అందిన విరాళాలు**

| క్ర.సం. | తేది. | దాతలు | రూ॥ |
|---|---|---|---|
| 1 | 1-1-2013 | అంకిత్ సోనీ (KNR) | 500 |
| 2 | 15-1-2013 | రాజేంద్రకుమార్(HYD) | 3,000 |
| 3 | 24-1-2013 | సిద్దుల బాలకృష్ణ (KNR) | 2,500 |
| 4 | 28-1-2013 | స్వరూప్‌కుమార్(KNR) | 1,000 |
| 5 | 7-2-2013 | టి.హరిత(KNR) | 500 |
| 6 | 12-2-2013 | సైనే రాజేంద్ర రేవతి(KNR) | 1,000 |

**ఉపకార వేతనాలకు అందిన విరాళాలు.**

| క్ర.సం. | తేది. | దాతలు | రూ॥ |
|---|---|---|---|
| 1 | 12-2-2013 | పోలసాని ఆదిత్య | 1,05,000 |
| 2 | 15-1-2013 | రామేశ్వర్ సోనీ | 15,000 |

## విరాళాలు

ఈ మహత్కార్యంలో నేను పాలుపంచుకోవాలనుకుంటున్నాను. ఈ క్రింది విరాళాన్ని స్వీకరించగలరు.

**అన్నదానం కోసం విరాళం** ☐

1. ఒక్క రోజు అన్నదానం కోసం రూ. 500 లు
2. ఏడాదికి ఒక్క రోజు చొప్పున పదేళ్లపాటు అన్నదానికి రూ. 5,000 ల విరాళం

(దాత కోరితే ఎవరి పేరిట అన్నదానం చేస్తున్నారో వారి వివరాలను అన్నదానం చేసే రోజు ప్రకటిస్తాం)

**క్యాన్సర్ వ్యాధి చికిత్స కోసం విరాళాలు** ☐

1. రేడియో థెరపీ - రూ 450 లు
2. ఐదు రోజుల కీమోథెరపీ చికిత్స రూ. 800 లు
3. మందులతో కలిపి బ్రాచీథెరపీ రూ. 6,500 లు

**క్యాన్సర్ సంబంధిత శస్త్ర చికిత్స కోసం విరాళాలు** ☐

1. బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, ఒవరియన్ క్యాన్సర్‌ల చికిత్సకు రూ 24,000 లు
2. కిడ్నీ, ఉదరం, రెక్టం సంబంధిత క్యాన్సర్‌ల చికిత్సకు రూ. 30,000 లు
3. హెచ్‌బిఎస్ ఎజి పాజిటివ్ సంబంధిత వ్యాధులకు రూ. 32,000 లు

**విద్యా సహాయత కార్యక్రమాలు** ☐

1. మెడికల్ రూ. 18,000 లు
2. ఇంజనీరింగ్ రూ. 12,000 లు
3. ఇతర డిగ్రీలు రూ. 12,000 లు
4. పూర్తి కొర్సు స్కాలర్‌షిప్ లక్ష రూపాయలు

విద్యార్థుల పూర్తి సమాచారం, కోర్సు వివరాలు ఎప్పటికప్పుడు దాతకు అందుతాయి దాత కోరిన వ్యక్తి పేరిట స్మారక ఉపకార వేతనాలు అందించే సదుపాయం కూడా ఉంది.

మీరు అందించే వివళాలు ఎలా సద్వినియోగం అవుతున్నాయోనన్న సమాచారం ఎప్పటికప్పుడు మీకు అందుతుంది. మీకందే నివేదికలో విరాళాన్ని అందుకున్న వారి వివరాలతోపాటు వాటిని ఎలా వెచ్చిస్తున్నామో తెలియచేస్తాం. మీ విరాళం మాకు అందిన మూడు వారాల్లోపు మీ పోస్టల్ అడ్రసుకు ఈ వివరాలు అందుతాయి. మీరు అందించే విరాళాలను ఆదాయపన్ను నుంచి సెక్షన్ 80జి ప్రకారం మినహాయింపు ఉంటుంది. మీ విరాళాలను చెక్కు, డిమాండ్ డ్రాఫ్టుల ద్వారా పంపవచ్చు. అన్ని విరాళాలు సంక్షేమ పేరిట కరీంనగర్‌లో చెల్లుబాటయ్యేలా క్రింది అడ్రస్‌కు పంపగలరు.

సంక్షేమ
సుశృత క్యాన్సర్ ఆస్పత్రి
సరస్వతినగర్
కరీంనగర్ – 505 001

**సందర్శించండి**

మీ రాక మాలో ఉత్తేజాన్ని నింపుతుంది. అది సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుకు సాగడానికి ఉత్ప్రేరకంగా ఉపకరిస్తుంది. మీ అందరి సహకారంతో మేము నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వీక్షించడానికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య మా కేంద్రాన్ని సందర్శించండి. ఆత్మీయతతో మీరిచ్చే ఒక్క అభినందన మాకు కొండంత స్థైర్యాన్నిస్తుంది. మా లోపాలను ఎత్తిచూపడం ద్వారా మమ్మల్ని మే సరిదిద్దుకుని ముందుకు సాగడానికి ఉపకరిస్తాయి. మీ రాక కోసం మేం ఎదురు చూస్తుంటాం....

*Published by* ***Mr. A. Raja Reddy*** *on behalf of*
**SUSHRUTHA CANCER THERAPY AND RESEARCH INSTITUTE**
Saraswathi Nagar, Karimnagar 505001, A.P. India.
Phone No: 0878 - 2278744 - 2278586
Printed at : Shilpa Printers, Karimnagar. PH: 040-222 1373

**Printed Matter** **Book - Post**

TO

**If undelivered, please return to:**

**"SANKSHEMA"** (Regd.No.H/KAR-81).
***(Charitable Trust)***
**SUSHRUTHA CANCER THERAPY & RESEARCH INSTITUTE**
Saraswathinagar, KARIMNAGAR - 505 001.
Phone: 0878 - 2278744, 2278586

## క్యాన్సర్ వ్యాధి లక్షణాలు



- ఎంతకి మానని పుండు లేక కురుపు
- రొమ్ము ప్రదేశంలో గాని మరే చోటైనా వాపు రావడం, గట్టిపడడం.
- పుట్టుమచ్చులో గాని, పులిపిరికాయలో గాని మార్పు రావడం.
- చాలా కాలంగా గొంతు బొంగురుపోయి ఉండటం. వీడని దగ్గు.
- రోజుల తరబడి అజీర్ణం, ఆహారం మింగేటపుడు కష్టంగా ఉండటం.
- జీర్ణాశయ వ్యవస్థలో, మల మూత్ర విసర్జన పద్ధతిలో ఆకస్మిక మార్పులు.
- 35 సంవత్సరములు దాటిన స్త్రీలలో అధికంగా తెల్లబట్ట లేక ఎర్రబట్ట అవడం.
- పై లక్షణాలు ఎక్కువ రోజులు కినిపిస్తే వెంటనే మీ దగ్గరలోని డాక్టరును సంప్రదించండి.